TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 71 | సోమవారం 28-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

# దేశానికి తొలి 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్' కిరీటం..



- 70 దేశాల భామలను వెనక్కి నెట్టి క్రౌన్ అందుకున్న రేచల్ గుప్తా
- బ్యాంకాక్‌లో జరిగిన 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024' పోటీలు
- ఈ విజయంతో 'గ్రాండ్ పీజెంట్ చాయిస్' అవార్డు కూడా రేచల్ సొంతం
- ఈ అవార్డుతో మాజీ మిస్ యూనివర్స్ లారా దత్తా సరసన రేచల్
- గతంలోనూ పలు అందాల పోటీల్లో అవార్డులు గెల్చుకున్న పంజాబ్ భామ
- గ్లోబల్ అంబాసిడర్‌గా ప్రపంచ శాంతి, స్థిరత్వంపై ప్రచారం






**న్యూఢిల్లీ:** పంజాబ్‌కు చెందిన 20 ఏళ్ల రేచల్ గుప్తా ప్రతిష్ఠాత్మక 'మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024' కిరీటాన్ని అందుకున్నారు. బ్యాంకాక్‌లో జరిగిన ఈ పోటీల్లో 70 దేశాలకు చెందిన సుందరాంగులు పాల్గొన్నారు. వారందరినీ వెనక్కి నెట్టి రేచల్ టైటిల్ సాధించారు. ఈ విజయంతో రేచల్ 'గ్రాండ్ పీజెంట్ చాయిస్' అవార్డును కూడా గెలుచుకుని మిస్ యూనివర్స్ 2000 లారా దత్తా సరసన చేరారు.ఈ విజయాన్ని రేచల్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసుకున్నారు. భారతదేశ చరిత్రలోనే తొలిసారి గోల్డెన్ క్రౌన్‌ను గెలుచుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో మిస్ గ్రాండ్ ఇండియా టైటిల్ గెలుచుకున్న రేచల్ మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీలకు అర్హత సాధించారు. రేచల్ 2022లో 'మిస్ సూపర్ టాలెంట్ ఆఫ్ ద వరల్డ్' టైటిల్ కూడా సాధించారు. ఇన్‌స్టాలో ఆమెకు మిలియన్ మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పుడు మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024 విజేతగా నిలిచిన ఆమె గ్లోబల్ అంబాసిడర్‌గా ప్రపంచ శాంతి, స్థిరత్వంపై ప్రచారం కల్పిస్తారు.

# 'డిజిటల్ అరెస్టు'లపై చైతన్యమే కీలకం

- జనాన్ని లక్ష్యం చేసుకునే వంచకులతో తస్మాత్ జాగ్రత్త
- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ :** 'డిజిటల్ అరెస్టు'ల సైబర్ నేరానికి పాల్పడుతూ జనాన్ని లక్ష్యం చేసుకునే వంచకుల గురించి ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం తన నెలవారీ 'మన్ కీ బాత్'లో అప్రమత్తం చేశారు. అటువంటి కుంభకోణం ఎదురైనప్పుడు 'ఆగండి, ఆలోచించండి, చర్య తీసుకోండి' అనే మంత్రాన్ని అనుసరించవలసిందిగా ప్రజలకు ప్రధాని విజప్తి చేశారు. ఆ చర్యలు వారికి డిజిటల్ భద్రత సమకూరుస్తాయని మోడీ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రాలతో కలసి దర్యాప్తు సంస్థలు పని చేస్తున్నాయని ఆయన చెప్పారు. అయితే. ఈ నేరం నుంచి స్వీయ రక్షణకు చైతన్యం కీలకం అని ప్రధాని ఉద్ఘాటించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, భగవాన్ బిర్సా ముండా 150 జయంత్యుత్సవాలను నిర్వహించాలని దేశం నిర్ణయించిందని కూడా ప్రధాని వెల్లడించారు. సర్దార్ పటేల్ 150 జయంత్యుత్సవం ఈ నెల 31న మొదలు కానుండగా, బిర్సా ముండా జయంత్యుత్సవం నవంబర్ 15 నుంచి జరుగుతుందని మోడీ తెలియజేశారు. ఈ నెల 31న సర్దార్ పటేల్ జయంత్యుత్సవం దీపావళి పండగతో పాటే జరగనుండడంతో ఈ ఏడాది 'రన్ ఫర్ యూనిటీ' (సమైక్యత కోసం పరుగు) కార్యక్రమాన్ని మంగళవారం (29న) నిర్వహించనున్నట్లు మోడీ తెలిపారు. ఆ మహోన్నతులు ఇద్దరూ ముండా, పటేల్ వివిధ సవాళ్లను ఎదుర్కొన్నారని, కానీ వారి లక్ష్యం ఒకటేనని, అది 'దేశ సమైక్యత' అని ఆయన తెలిపారు. 'నా జీవితంలో ఎక్కువగా గుర్తుంచుకోదగిన క్షణాలు ఏమిటని మీరు నన్ను అడిగితే, నాకు అనేక సంఘటనలు గుర్తు ఉన్నాయి, కానీ వాటిలో ఒక క్షణం అత్యంత ప్రత్యేకమైనది. నిరుడు నవంబర్ 15న ఆ క్షణం చోటు చేసుకున్నది.

భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఝూరండ్‌లోని ఆయన జన్మస్థలం ఉలిహాటు గ్రామానికి వెళ్లాను. ఆ పర్యటన నాపై అమిత ప్రభావం చూపింది' అని మోడీ తెలియజేశారు. ఆ పవిత్ర ప్రదేశంలో తన శిరస్సు వంచి ప్రణామం చేసిన తొలి దేశ ప్రధాని తానేనని

మిగతా 2లో

# మహిళల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు : డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్:** మహిళల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో.. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్, కలెక్టరేట్ సిబ్బంది కోసం డైనింగ్ హాల్, లేడీస్ లాంజ్, స్త్రీ క్యాంటీన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వాక్యలు చేశారు.మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమన్నారు. మహిళల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తని%ౌ% రాష్ట్రంలోని మహిళలందని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం తమ ప్రభుత్వ కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ మహిళల కోసమే ప్రత్యేకంగా అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రారంభించిందని తెలిపారు.మహిళల కోసం రూ.500 గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని.. ఈ ఏడాది మహిళలకు రూ.25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బాగుపడుతుందని వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అన్నారు.టీజీఎస్ఆర్టీసీ సంస్థలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని యోచిస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాదు మహిళల భాగస్వామ్యంతో ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు 20 వేల కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించడం జరుగుతుందని,

మిగతా 2లో

# రేవ్ పార్టీ సీసీటీవీ ఫుటేజీ రిలీజ్ చేయండి : రఘు నందన్ డిమాండ్



**హైదరాబాద్:** జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఒక వైపు డ్రగ్స్ రహిత తెలంగాణ చేస్తామని ప్రకటిస్తోందని.. మరోవైపు శని, ఆదివారాలు వచ్చాయంటే రేవ్ పార్టీలు, రావుల పార్టీల పేరుతో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా జరుగుతోందన్నారు. విదేశీ మాదక ద్రవ్యాలతో పాటు, కొకైన్ విచ్చల విడిగా తెచ్చి భాగ్యనగరంలో డ్రగ్స్ దందా చేస్తున్నారని ఫైర్ అయ్యారు.శనివారం రాత్రి హైదరాబాద్ శివావర్లలో బాగా ఫేమస్ అయిన ఫామ్‌హౌస్‌లో అర్ధరాత్రి రేవ్ పార్టీ జరుగుతోందని.. వీఐపీల పిల్లలు ఉన్నారని అనేక వార్తలు వచ్చాయని రఘునందన్ చెప్పారు. వీఐపీల పిల్లలుంటే నేరం నేరం కాకుండా పోతుందా.. ఎవరైనా సరే ఆధారాలుంటే అరెస్టు చేయాల్సిందేనని

మిగతా 2లో

# రోడ్ల నిర్మాణాలలో నాణ్యతపై రాజీపడొద్దు - పవన్ కళ్యాణ్



**విజయవాడ :** ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ పడవద్దని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. అన్ని దశల్లోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలన్నారు. పనులు సాఫీగా సాగేందుకు కేంద్రం నుంచి ఉపాధి హామీతోపాటు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు వచ్చాయని తెలిపారు. వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 13, 326 పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతను అధికారులు తనిఖీ

మిగతా 2లో

# యశోద హాస్పిటల్ డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి వరద కాలువలో గల్లంతు అయ్యాడా..ఎవరైనా తోసేశారా..?

**- ప్రమాదవశాత్తు జరిగిందా...కావాలనే తోసేశారా..?**

**- అసలు జరిగింది ఏంటి...?**

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**మెట్ పల్లి పట్టణంలోని యశోద హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న హనుమకొండ జిల్లాకు చెందిన డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి విట్టంపేట శివారులో గల వరద కాలువలో గల్లంతు అయ్యాడు. పట్టణంలోని శ్రీ సాయి లక్ష్మీ నివాస్ హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ అశోక్ రెడ్డి యశోద హాస్పిటల్ పనిచేస్తున్న ఉదయ్ కిరణ్ రెడ్డి, రాయికల్ పట్టణంలోని యశోద హాస్పిటల్ లో పనిచేస్తున్న ప్రశాంత్ కుమార్, సాయి లక్ష్మీ శ్రీనివాస్ ఆసుపత్రి యజమాని ఆత్మకూరు రాజు డాక్టర్ అశోక్ రెడ్డి బంధువు లింగాల లిఖిత్ రెడ్డి లతో కలసి రెండు కార్లలో మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి వెళ్లి ఈతకల్లు తాగారు. అనంతరం మార్గ మధ్యలో ఉన్న విట్టంపేట వరద కాలువలో స్నానం చేద్దాం అనుకొని వరద కాలువ దగ్గరకు డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి వెళ్ళాడు అని పలువురు తెలిపారు. కానీ డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి వెళ్లాడా...? లేక ఎవరైనా కావాలనే డాక్టర్ ఉదయ్ ని తీసుకువెళ్లారా అనే పలు అనుమానాలు



వ్యక్తం అవుతున్నాయి.

**బెట్ వల్లే డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి గల్లంతయ్యాడా..?**

డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డిని కావాలనే రెచ్చగొట్టి బెట్ పెట్టుకొని కావాలనే ఉదయ్ కిరణ్ రెడ్డిని వరద కాలువకొని దింపారా..? లేక ఎవరైనా ఉదయ్ కిరణ్ రెడ్డిని తోసేశారా అనే అనుమానలు వ్యక్తం అవుతున్నాయి. కొంత మంది డాక్టర్ లతో మద్యం సేవించిన డాక్టర్ ఉదయ్ విట్టంపేట వద్ద ఉన్న



వరద కాలువలోకి ఎందుకు వెళ్ళవలసి వచ్చింది. ఎవరైనా కావాలనే డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డిని తీసుకువెళ్లారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఏది ఏమైనా ఒక నిండు ప్రాణం మాత్రం బలయ్యింది..?**

ఒక డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఉదయ్ కిరణ్ రెడ్డి మద్యం మత్తులో ఉన్నానని తెలిసి కూడా వరద కాలువలోకి

మిగతా 2లో


మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
సోమవారం 28 అక్టోబర్ 2024

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం - మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి (మన వెలుగు) అక్టోబర్ 27 :**ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ అసంబద్ధమైన కేసులు నమోదు చేయడంతో పాటు అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. రాజ్ పాకాల తన కుటుంబ సమేతంగా తన నివాసంలో జరుపుకుంటున్న ఫంక్షన్(పార్టీ)నీ చిలువలు పలువలుగా చేస్తున్న ప్రభుత్వ పెద్దల డైరెక్షన్ లో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సిగ్గు చేటు. ఎక్కడో జరిగిన పార్టీని ఎక్కడో ఎవరికో ముడిపెట్టడం ద్వారా రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందననడంలో సందేహం లేదు. రాజ్ పాకాల తన నివాసంలో తన తల్లీ పిల్లలతో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చేసుకున్న పార్టీని రేవ్ పార్టీ అంటూ ఫామ్ హౌస్ లో జరిగిందంటూ తప్పుడు మీడియాకు తప్పుడు సమాచారం ఇస్తూ కుటుంబ సభ్యులనీ కూడా అవమానకరంగా చిత్రీకరించే విధంగా పూర్తిగా కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వ డైరెక్షన్ లో పోలీసులు వ్యవహరిస్తుండటాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయేరోజుల్లో వారే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. హైడ్రా తో పాటు మూసీనదిలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రదిష్ట మూటగట్టుకోవడంతో దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి అక్రమంగా కేసులు నమోదు చేస్తూ దుష్ట రాజకీయాలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. ఓ ఇంటిలో జరిగిన ఫంక్షన్ ను బీ ఆర్ ఎస్ పార్టీ పెద్దలకు ముడిపెట్టడాన్ని అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను ఎంఎల్సీ లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

# మాల సంఘం నూతన కమిటీని సన్మానించిన మాజీ మంత్రి జోగు



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ నీ ,మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న . జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం సన్మానించారు.నూతన కమిటీ ఎన్నిక కావడంతో మాజీ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాల సంక్షేమ సంఘం నాయకులు.... మాల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కొప్పుల రమేష్. ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ గౌరవ అధ్యక్షులుగా మేకల మల్లన్న, ఆర్థిక కార్యదర్శి గంపల ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఏర సుధీర్ , సంయుక్త కార్యదర్శి ముల్కల రాజేశ్వరి తదితర కమిటీ సభ్యులను సన్మానించిన మాజీ మంత్రి జోగు రామన్న . అనంతరం ఆయన మాట్లాడుతూ.... నూతన కమిటీ సభ్యులను శుభాకాంక్షలు తెలియజేశారు.. సంగం అభివృద్ధికి తన వంతు కృషి సాయి సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, సంఘ నాయకులు బేర దేవన్న, సూరం భగవాన్లు, మొట్టె కిరణ్ రాళ్ళబండి శంకర్ ,పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు, బోంద్ల వెంకటస్వామి, చిలుక పొచ్చన్న , మల్లెల అశోక్, మలపతి జగదీష్, మలపతి సుభాష్ , మాదాస్తు అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల స్మరణ దినోత్సవాల లాగ్దే






**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా సాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడమైనది అట్టి వాలీబాల్ టోర్నమెంట్ లో మెట్పల్లి సబ్ డివిజన్ కు చెందిన డీఎస్పీ ఉమమహేశ్వర రావు ఆధ్వర్యంలో మెట్పల్లి సర్కిల్ వాలీబాల్ టీము ఫైనల్ మ్యాచ్ కు వెళ్లగా అట్టి టోర్నమెంట్లో మెట్పల్లి సర్కిల్ కు చెందిన వాలీబాల్ టీము రెండవ బహుమతి పొందగా అట్టి బహుమతిని ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా మెట్పల్లి సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ మరియు మెట్పల్లి మండలాలకు చెందిన వాలీబాల్ ఆటగాళ్లను డిఎస్పి ఉమామహేశ్వర రావు మరియు మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి మరియు మెట్పల్లి ఎస్సై చిరంజీవి మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ లు బాలు టీం ను శాలువాలతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు, మెట్పల్లి సబ్ డివిజన్లోని వాలీబాల్ కాని మరియు ఇతర క్రీడా కార్యక్రమాలను పర్యవేక్షించాలని సర్కిల్ కు చెందిన ఎస్ఐలను సూచించారు. కార్యక్రమంలో డిఎస్పి గారి వెంట వాలీబాల్ టోర్నమెంట్ను ముందుండి నడిపించిన రిటైర్డ్ గంగాధర్ నుశాలువాతో సత్కరించినారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు) అక్టోబర్ 27 :**తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమ్ములు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు ఫోరమ్ జిల్లాలో రామకృష్ణగౌడ్ కోరారు. ఆదివారం బైంసాలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, ఇందిరమ్మ ఇండ్లలో 10 శాతం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# నాన్న ఆశయాలను అందరం కలిసి కొనసాగిద్దాం






## ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా కుమార్తె మంజీర

**కరీంనగర్ ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**నిర్దోషి అయి ఉండి కూడా అన్యాయంగా, అక్రమంగా పదేండ్ల నిర్బంధ జైల్ జీవితం గడిపి అసువులు బాసిన హక్కుల నేత, ఉద్యమాల నేత అయిన నాన్న ఆశయా లను మనందరం కలిసి కొనసాగిద్దామని ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా కుమార్తె జి.మంజీర పిలుపు నిచ్చారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్ లో ఆదివారం సాయంత్రం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కీ.శే. ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా సంస్మరణ సభ నిర్వహించారు. విరసం నేత బాలసాని రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సాయిబాబా కుమార్తె మంజీర, పౌర హక్కుల, మానవ హక్కుల సంఘం నేతలు, వివిధ ప్రజా సంఘాల, హక్కుల సంఘాల నేతలు, రచయితలు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, విద్యావంతులు, మేధావులు, ప్రొఫెసర్ సాయిబాబా అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయిబాబా ఉద్యమ సేవలను, హక్కుల సాధనకై ఆయన చేసిన సేవలను కొనియాడారు.

తొంభై శాతం వికలాంగుడైన ఒక నిర్దోషి ప్రొఫెసర్ సాయిబాబాను ఈ ప్రభుత్వాలు దశాబ్ద కాలం పాటు అక్రమంగా జైల్లో నిర్బంధించి రక రకాలుగా హింసించడం, సరైన వైద్యం కూడా అందించక పోవడం బాధాకరం అన్నారు. ఆయన ఆశయాల సాధన దిశగా ఉద్యమాలు, పోరాటాలు కొనసాగించి మానవ హక్కులు, ప్రజా స్వేచ్ఛలను సాధించినప్పుడే సాయిబాబా కు నిజమైన జోహార్లు అర్పించినట్లు అని సభికులు ముక్త కంఠంతో తేల్చి చెప్పారు. ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు సమిష్టి కృషితో పోరాటాలు కొనసాగించి ఆయన కలలు, ఆశయాలు నెరవేర్చాలని కోరారు. సాయిబాబా కుమార్తె మంజీర మాట్లాడుతూ సాయిబాబా ను అన్యాయంగా, అక్రమంగా, క్రూరత్వంగా ఈ దేశ పోలీసులు అరెస్ట్ చేసి ఈడ్చుకెళ్ళిన తీరును, జైల్ నిర్బంధంలో సాయిబాబా అనుభవించిన నిర్భంధం హింసలను, వివరించారు.

ప్రొఫెసర్ సాయిబాబా జీవిత మంతా ఎలా కృషి చేశారు, ఆదివాసీల కోసం, హక్కుల సాధన కోసం, ప్రజలపై సామ్రాజ్య వాద యుద్ధాలను, సాయిబాబా ప్రజల కోసం, హక్కుల కోసం రాసిన కవితలను, రచనలను, ఆయన సాహిత్యాన్ని మంజీర కండ్లకు కట్టినట్లు తెలిపారు. నిరంతరం సాయిబాబా తపన, ఆచార్యుడుగా ఆయన చేసిన విద్యా దానం సేవలను, తాను చిన్న తనం నుండి చూసిన సాయిబాబా ఉద్యమాల నేపథ్యాన్ని మంజీర పూర్తి వివరంగా సభికులకు తెలియ జేశారు.ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభకు హాజరైన వివిధ ప్రజా సంఘాల నేతలు, హక్కుల సంఘాల నేతలు, రచయితలు, మేధావులు, విద్యావంతులు, అభిమానులు సాయిబాబా సేవలను, ఉద్యమాలను కొనియాడారు.పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, డిటిఎఫ్ నాయకులు రవి శంకర్, వీరగోణి పెంటయ్య, ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, పౌర హక్కుల సంఘం నేతలు నార వినోద్, వేల్పుల బాలయ్య, సుచరిత, బొడ్డుపల్లి రవి, గడ్డం సంజీవ్, లక్ష్మణ్, కడ రాజన్న, పొన్నం రాజమల్లు, బండారి రాజలింగం, మానవ హక్కుల వేదిక నాయకులు సలుపల రమేష్, కొయ్యాడ కొమురయ్య, సమ్మయ్య, సిపిఎం కరీం నగర్ జిల్లా కార్యదర్శి వాసుదేవా రెడ్డి, అధిక సంఖ్యలో రచయితలు, జర్నలిస్టులు, కవులు, కళాకారు లు, విద్యావంతులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ చైర్మన్ మార్ శెట్టి వార్ మృతి

**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు) అక్టోబర్ 27 :**మాజీ కాంగ్రెస్ ప్రముఖ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు మాజీ భైంసా లో మాజీ కాంగ్రెస్ ప్రముఖ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు మాజీ మార్కెట్ చైర్మన్ గౌరవనీయులు మాశెట్టి వార్ దిగంబర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పార్థిక దేహానికి పూలమాల వేసి నీవల్లర్పించినకాంగ్రెస్ పార్టీ ముధోల్ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు భోస్లె నారాయణ రావు పటేల్ ఈయన తో పాటు ఓంప్రకాష్ లాడ్డ శంకర్ చంద్రే రాంచందర్ రెడ్డి బెజ్జంకి ముత్యం గాడేకర్ రమేష్ కోటే హన్మాండ్లు దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు మార్కెట్ చైర్మన్ గౌరవనీయులు మాశెట్టి వార్ దిగంబర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పార్థిక దేహానికి పూలమాల వేసి నీవల్లర్పించిన కాంగ్రెస్ పార్టీ ముధోల్ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు భోస్లె నారాయణ రావు పటేల్ ఈయన తో పాటు ఓంప్రకాష్ లాడ్డ శంకర్ చంద్రే రాంచందర్ రెడ్డి బెజ్జంకి ముత్యం గాడేకర్ రమేష్ కోటే హన్మాండ్లు దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు



# ఆరు నెలల్లో సిరాల ప్రాజెక్టు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు) అక్టోబర్ 27:**ఆరు నెలల్లో సిరాల ప్రాజెక్టు పనులు పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం 8 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న సిరాల ప్రాజెక్టు, ఇలేగాం చెరువు పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 18 నెలల క్రితం సిరాల ప్రాజెక్టు భారీ వర్షాలతో తెగిపోయిందని, ఆ సమయంలో తాను అక్కడే ఉండి రైతుల కష్టాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక సిరాల ప్రాజెక్టు కు పూర్వ వైభవం తెచ్చేందుకు తెచ్చేందుకు నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విన్నవించడం జరిగిందన్నారు. రైతాంగ సంక్షేమమే తన ధ్యేయమని ప్రాజెక్టు పూర్తి చేసి సిరాల ఇలేగాం, దేగాం, రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రభుత్వం తమది కానప్పటికీ, ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. అప్పటి పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా నిజాం కాలం నాటి సిరాల ప్రాజెక్ట్ ను ఎవరు పట్టించుకోలేదన్నారు. ఒకప్పుడు నియోజకవర్గం లో ఇదే పెద్ద ప్రాజెక్టు అన్నారు. రైతులు, మత్స్యకారులు, నష్టపోయారని ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిరాల గ్రామస్తులు పలు సమస్యలను విన్నవించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ మురళి ధర్ రెడ్డి, డి. ఇ. ఇ. అనిల్ కుమార్,మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకి భీంరావ్, సాంళి రమేష్,పండిత్ రావ్ పటేల్, మాజీ సర్పంచ్ లు చిన్నన్న, శ్రీనివాస్, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ ఎం పి టి సి సుభాష్, సిరాల, ఇలేగామ్ గ్రామ పెద్దలు, మండల నాయకులు పాల్గొన్నారు..

# మహా సమ్మేళనం విజయవంతం చేయాలి

## ధర్మ సమాజ్ పార్టీ కరపత్రాల పంపిణీ .

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**ఓ ఆర్ ఆర్, కేబీఆర్ ,గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ఆదిభట్ల హైదరాబాద్ లో జరుగు మహా సమ్మేళనం విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3న కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయగలరని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఉమ్మడి మండల ఇంచార్జ్ కోటేష్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90% శాతం బీసీ.ఎస్సీ.ఎస్టీ పీడిత ప్రజల ఆత్మగౌరవం. అధికారం కోసం అగ్రకుల భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేయడానికి 2023 మార్చి 15వ తేదీన ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. ఇప్పటికి అణగారిన వర్గాల ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి అనే మౌలిక అంశాలు ఎక్కడ ఉండడం లేదన్నారు. అణగారిన వర్గాల జీవితాలు మార్చడానికి ధర్మ సమజ్ పార్టీ అనే రాజకీయ వేదిక ఏర్పడిందని తెలిపారు. పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్తు కార్యచరణ కోసం ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని నిర్వహించబోతుందని. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు అభిమానులు విధిగా కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. మహా సమ్మేళనం అనంతరం భారీ సామాజిక పోరాటానికి పార్టీ సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల నాయకులు మేడిపల్లి మండల బాధ్యులు బాబు మహారాజ్, భీమారం మండల బాధ్యులు అరవింద్ మహారాజ్, విజయ్ రాజు గౌతమ్ సురేష్ గంగరాజం వేణు జగన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి నాయకుడు పూదరి మధుసూదన్ గౌడ్ వర్ధంతి



## సమాధి వద్ద నివాళులు అర్పించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**మెట్ పల్లి పట్టణానికి చెందిన పూదరి మధుసూదన్ గౌడ్ బీకాం చదువుతున్న రోజుల్లో జాతీయ వాద భావజాలంతో ప్రేరేపితుడై మెట్ పల్లి ఆర్యూర్ కళాశాలలోని విద్యార్థుల, కు జాతీయ వాదం ను ఆకర్షింపజేస్తూ చురుకైన కార్యకర్తగా నాయకునిగా పేరుపొందిన మధుసూదన్ పీపుల్స్ వార్ కు పి డి ఎస్ యు కార్యకలాపాలకు అడ్డువస్తున్నాడని మధుసూదన్ గౌడ్ వల్ల నక్సలైట్ పార్టీ ఉనికి కోల్పోతున్న దని భావించి మధుసూదన్ గౌడ్ ను హతమార్చి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయాలని టార్గెట్ చేశారు 27 అక్టోబర్ 1984 వ తేదీన స్వతహాగా హనుమాన్ భక్తు డైన మధుసూదన్ గౌడ్ మెట్ పల్లి కమ్మర్ పెల్లి సరిహద్దుల్లో గల ప్రసిద్ధ గండి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సమయంలో సాయుధులు అయిన నక్సలైట్లు ఆలయం పరిసర ప్రాంతం లో బాంబులు విసిరి భక్తులను చల్లచెదురుచేసి మధుసూదన్ గౌడ్ ను ఆలయం వద్ద కత్తులు మరియు గొడ్డ డ్ల తో అత్యంత దారుణంగా నరికి చంపారు 27 అక్టోబర్ వర్ధంతి సందర్భంగా మధుసూదన్ గౌడ్ సమాధి వద్ద ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు ఏబీవీపీ కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన న్యాయబద్ధమైన హామీలను వెంటనే అమలుచేయాలని ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాలలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినప్పటికి ఇంతవరకు ఉద్యమకారుల సంక్షేమం కోసం కార్యాచరణ చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మేము అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లలో ఉద్యమకారులకు ఒక కాలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, బస్ పాస్ సౌకర్యంతో పాటు 250 గజాల నివాస స్థలం కేటాయించాలనే ప్రధాన డిమాండ్లు నెరవేర్చే దిశగా కార్యాచరణ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగెల రవిందర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ నక్క గంగాధర్, ఉద్యమ నాయకులు చింతల గంగాధర్, జగిత్యాల మండల అధ్యక్షులు లైశెట్టి కిషన్, మల్యాల మండల కార్యదర్శి జుట్టు శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ రావు, జిల్లా కోశాధికారి పల్లపు చిన్నారెడ్డి, రాయికల్ మండల అధ్యక్షులు కోల రాజు, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఉరుమండ్ల రాజేందర్ రెడ్డి, భీర్పూర్ మండల అధ్యక్షులు జక్కుల చంద్రయ్య యాదవ్, మల్యాల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ వీసీని కలిసిన బాసర మాజీ జెడ్పిటిసి



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీకి కొత్తగా వచ్చిన ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ గోవర్ధన్‌ను ఉమ్మడి ముధోల్ మండలం మాజీ జడ్పిటిసి, బిజెపి నాయకుడు పోగుల రాజేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయన గోవర్ధన్‌ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా, రాజేశ్వర్ మాట్లాడుతూ, "బాసర ట్రిబుల్ ఐటీ గతంలో రేణుకపురాని గ్రామం ప్రాంతంలో ఏర్పడినతర్వాత, ఈ ప్రాంతం పలు సమస్యలతో ఎదుర్కొంటోంది. రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్మించటం ఎంతో సంతోషకరమైన విషయం. అయితే, కళాశాల కోసం భూములు కోల్పోయిన వారికి ఇచ్చిన ఉద్యోగ హామీ ఇప్పటివరకు అమలు కాలేదు" అని తెలిపారు. అతను, "ప్రస్తుతం బాసర గ్రామంలో నిరుద్యోగులు ఉన్నారు, ఆవశ్యకమైన ఉద్యోగ అవకాశాలు అందించాలని, ముఖ్యంగా మహారాష్ట్ర నిజాంబాద్ జిల్లా సోదర ప్రాంతాల నుండి వచ్చినవారికి ప్రాధాన్యత ఇవ్వకుండా, స్థానిక యువకులకు కూడా ఉపాధి అవకాశాలను కల్పించాలని" వైస్ ఛాన్సలర్ గోవర్ధన్‌ను కోరారు.

# ఒమన్ లో వడ్డే లింగాపూర్ గ్రామవాసి మృతి



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ గ్రామానికి చెందిన పాలకుర్తి అశోక్ (39)ఓమన్ దేశంలో గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు పాలకుర్తి అశోక్ తను పనిచేస్తున్న కంపెనీలో శనివారం డ్యూటీ చేస్తుండగా గుండెపోటు రావడంతో తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలియజేశారు పాలకుర్తి అశోక్ గతంలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ బాట పట్టారు కరోనా సమయంలో స్వదేశానికి వచ్చి గౌడ కులస్తుడైన అశోక్ కల్లుగీత వృత్తి చేస్తుండేవాడు వృత్తిలో కుటుంబ పోషణ భారమై తిరిగి కొన్ని నెలల క్రితం ఒమన్ గల్ఫ్ దేశం వెళ్లి కంపెనీలో పనిచేస్తుండగా గుండెపోటు తో మృతి, చెందిన విషయం తెలియగానే వడ్డే లింగాపూర్ గ్రామంలో విషి దా ఛాయలు ఏర్పడ్డాయి అశోక్ కు భార్య ఒక కుమారుడు ఉన్నాడు మృతదేహాన్ని స్వదేశానికి పంపించాలని గ్రామస్తులు, బంధువులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీలు చేసిన డిఎస్పి ఉమామహేశ్వరరావు






**జగిత్యాల ప్రతినిది ( మన వెలుగు ) అక్టోబర్ 27 :**జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీలు నిర్వహించిన డిఎస్పి ఉమామహేశ్వరరావు డివిజన్ పరిధిలో గల మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ నిర్వహించి ఎస్ హెచ్ ఓ కార్యాలయాన్నిరికార్డ్స్ నో రిసెప్షన్ రూమ్ నో పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ సిబ్బంది నివసిస్తున్న క్వార్టర్లను పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న ఇన్ఫర్మేషన్ రికార్డులను పిటిషన్ రికార్డులను ప్రాపర్టీ రిజిస్టర్ పెండింగ్లో ఉన్న కేసుల ఫైల్లను కోర్టులో పెండింగ్ మరియు ట్రైల్ ఉన్న కేసులను పరిశీలించారు శాంతి భద్రతల పరిరక్షణకై ఎస్సై కిరణ్ కుమార్ కు సూచన లు ఇచ్చారు పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లను హిస్టరీ షీటర్లను ఎప్పటికప్పుడు వారి కదలికల పై దృష్టి సారించి సమాచారాన్ని సేకరించాలని చెప్పారు కమ్యూనిటీ పోలీస్ , లో భాగంగా సైబర్ నేరాలపై ట్రాఫిక్ గంజాయి గుట్కా అంశాలపై పరిధిలో గల గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు ప్రతి గ్రామంలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్స హించి అమలయ్యే విధంగా చూడా లని, చెప్పి స్టేషన్ ఆవరణలో సీఐ నిరంజన్ రెడ్డి తో కలసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉమామహేశ్వరరావు సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సై కిరణ్ కుమార్ మల్లాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# లాభాలు కురిపిస్తున్న పూల సాగు..

## ఎకరాకు 4 లక్షల దాకా ఆదాయం పొందుతున్న రైతన్న



పాలిహౌజ్ సిరుల పంట కురుపిస్తున్నది. ప్రభుత్వ సాయంతో రైతన్నలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. పూల సాగుతో మంచిగా లాభాలను ఆర్జిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ తదితర గ్రామాలకు చెందిన రైతులు.. ప్రభుత్వ సాయంతో అర ఎకరంలో పాలిహౌజ్ ఏర్పాటు చేసుకున్నారు. సిరుల పంట కురుపిస్తున్నది. ప్రభుత్వ సాయంతో రైతన్నలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. పూల సాగుతో మంచిగా లాభాలను ఆర్జిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ తదితర గ్రామాలకు చెందిన రైతులు.. ప్రభుత్వ సాయంతో అర ఎకరంలో పాలిహౌజ్ ఏర్పాటు చేసుకున్నారు. వివాహాది శుభకార్యాలకు, బొకేల తయారీకి అవసరమైన పూల సాగును చేపట్టి మంచి రాబడిని సాధిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాలిహౌజ్‌తో పూలను సాగు చేస్తున్న రైతులు.. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తోటలో పండించిన పూలను కూలీలు సేకరించి.. ఓ గదిలో భద్రపరుస్తారు. అక్కడ పూల గుత్తిని తయారు చేసి, ప్రతి పువ్వుకు ప్లాస్టిక్ కవర్‌తో భద్రపరిచి, పదింటిని ఒక గుత్తిగా తయారు చేసి పేపర్ అట్టలో భద్రపరిచి రవాణా చేస్తారు. ఇక్కడ పండించిన పూలను హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలు ఢిల్లీ, రాజమండ్రి, విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో మొక్కకు రూ.25 చొప్పున అర ఎకరానికి 12 వేల మొక్కలను నాటుతున్నారు. ఇవి మూడేండ్ల వరకు నెలకు ఒకసారి పంటనిస్తాయి.

**మొక్క నాటే ముందు..**

ఎకరాకు రూ.6 లక్షల నుంచి 8 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని, పెండ్లి సీజన్‌లో రూ. 12 లక్షల వరకూ, అన్ సీజన్‌లో రూ.10 లక్షల వరకు వస్తుందని, ఇక ఖర్చులు తీసివేయగా, ఆదాయం దాదాపుగా రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు మిగులుతుందని పలువురు రైతులు చెప్పారు. ఇలా మూడేండ్ల వరకు నిరంతరం పూల దిగుబడితో పాటు ఆదాయం వస్తున్నది. మొక్క నాటే ముందు పెద్ద కట్టలా ఏర్పాటు చేసి కట్టపై మొక్కలను నాటిస్తారు. నీటి ఎద్దడి లేకుండా బోర్లు వేశారు. ఈ బోర్ల నీటిని డ్రిప్ సాయంతో మొక్కలకు నీరందించి పంటలను పండిస్తున్నారు. డ్రిప్పుతో నీరు నేరుగా మొక్క వేరుకు పారడంతో పాటు నీరు ఆదా అవుతుంది. ఏ మొక్క అయిన తెగులు బారిన పడితే తక్షణమే గుర్తించి తగిన మోతాదులో మందులు వాడుతుంటారు. వీటికి చీడపీడలు సోకడం కూడా తక్కువే.

**పెళ్లిళ్ల సీజన్‌లో మంచి ధర వస్తుంది**

పెళ్లిళ్ల సమయంలో తాము పండించే పూలకు మంచి రేటు వస్తుంది. పొలంలో జల్బర పూలను వేశాను. ప్రతి రోజు పూలను కోసి హైదరాబాద్‌తో పాటు నగరంలో విక్రయిస్తాను. మేము పండించిన పూల బొకేలతో పాటు శుభాకార్యాలకు పనికి వస్తాయి. మంచి ఆదాయం వస్తున్నది. ప్రభుత్వ సాయం అందడంత పాలిహౌజ్‌లో పూల సాగును చేపడుతున్నాం.

**అంజిరెడ్డి, రైతు కొత్తగూడ**

రోజుకు 2 వేల పూలుఇక్కడ నిత్యం 2 వేల పూలు చేతికందుతాయి. ఒక్క గుత్తికి రూ.40 నుంచి రూ.60 వరకు ఆదాయం వస్తోంది. ఇక్కడి నుంచి హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు నగరాలకు పంపుతున్నా. పాలిహౌజ్‌లోనే సాగు చేయడంతో ఎండాకాలంలోనూ మంచి దిగుబడి వస్తుంది. కరువు పరిస్థితుల్లో ప్రతి రోజు 5 మందికి పైగా కూలీలకు చేతినిండా ఉపాధి చూపుతున్నా. మంచి లాభాలు వస్తున్నాయి. పాలిహౌజ్ సాగుతో సంతోషంగా ఉన్నా.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు..!




కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్టరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.

ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# హెపటైటిస్‌ను అరికడదాం
# కాలేయాన్ని కాపాడుకుందాం!

**ఆల్కహాల్ అతిగా తాగేవాళ్లకే కాదు.. దాని జోలికి వెళ్లని వాళ్ల కాలేయం కూడా దెబ్బతింటున్నది.. కారణం.. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు. హెపటైటిస్ వ్యాధి, అది వచ్చే విధానం పట్ల అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. 2030 కల్లా హెపటైటిస్‌ని నిర్మూలించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. దాదాపు పెద్ద దేశాలన్నీ ఇందుకోసం ప్రయత్నిస్తున్నాయి. మనదేశం కూడా నేషనల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ని 2018లో మొదలుపెట్టింది. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రయత్నించాలంటున్నారు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ రావు. ఆయన సేవ్ ద లివర్ ఫౌండేషన్ ద్వారా హెపటైటిస్‌తో యుద్ధం చేస్తున్నారు.**




### ఆయనేమంటున్నారంటే..

సేవ్ ది లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హెపటైటిస్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించాం. ఇందులో జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఐజ మండలంలో హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. ఆర్‌ఎంపి డాక్టర్లు నీడిల్‌ని స్టెరిలైజ్ చేయకుండా అందరికీ ఒకే సూది వాడడమే ఇందుకు ప్రధాన కారణం. సురక్షితం కాని లైంగిక సంబంధాలు కూడా కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ జబ్బుల పట్ల అందరం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్లు రావడానికి మద్యం తరువాత రెండో ముఖ్య కారణం హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు. పరీక్షలు చేస్తే తప్ప ఇవి బయటపడవు. దురదృష్టవశాత్తు డాక్టర్లు, హెల్త్‌కేర్ కమ్యూనిటీలో కూడా చాలామందికి హెపటైటిస్ గురించిన అవగాహన లేదు. హెపటైటిస్‌కి పరీక్షలు చేయించడం లేదు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టుకు రిఫర్ కూడా చేయట్లేదు. ముందుగా వీళ్లకు అవగాహన పెరిగితే పబ్లిక్‌లో అవగాహన తీసుకురాగలుగుతారు. ఇప్పుడున్న మందులతో హెపటైటిస్ సిని పూర్తిగా నయం చేయవచ్చు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెపటైటిస్ బిని నివారించవచ్చు.

ఇండియాలో 2 నుంచి 3 శాతం మందిలో హెపటైటిస్ బి, 1 శాతం మందిలో హెపటైటిస్ సి కనిపిస్తున్నాయి. మన తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండలంలో, ఖమ్మం, వైరా మధ్య ఉన్న గ్రామాల్లో హెపటైటిస్ వ్యాధి ఎక్కువగా ఉన్నట్టు సర్వేల్లో తేలింది. ఇక్కడ 2.5 నుంచి 3 శాతం వరకు హెపటైటిస్ సి, 10 నుంచి 14 శాతం మందిలో హెపటైటిస్ సి ఉన్నాయి.

### నిశ్శబ్ద జబ్బు

హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు నిశ్శబ్దంగా లివర్‌ని కబళిస్తాయి. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ వచ్చిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత కొందరిలో వాంతిలో రక్తం పడడం, మలం నలుపు రంగులో రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అప్పటికే లివర్ సిర్రోసిస్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే ముందుగా గుర్తించడానికి హెపటైటిస్ బికి హెచ్‌బిఎస్ యాంటిజెన్ టెస్టు, హెపటైటిస్ సికి యాంటి హెచ్‌సీవీ టెస్టు అందరూ చేయించుకోవాలి. వైరస్ యాక్టివ్‌గా ఉండి, లివర్‌ని డ్యామేజ్ చేస్తుందా లేదా తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్టు, హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) డిఎన్‌ఎ టెస్టు ఉపయోగపడతాయి. వైరస్ యాక్టివ్‌గా లేకుంటే ప్రతి 6 నెలల నుంచి ఏడాదికి లివర్ ఫంక్షన్ టెస్టు చేయించుకోవాలి. రెగ్యులర్ ఫాలోఅప్‌లో ఉండాలి. వైరస్ యాక్టివ్‌గా ఉంటే సిర్రోసిస్‌కి దారితీయకుండా, క్యాన్సర్ కాకుండా మందులు ఉన్నాయి. హెపటైటిస్ సికి 3 నెలల పాటు, హెపటైటిస్ బికి 5 నుంచి 10 ఏళ్లవరకు మందులు వాడాల్సి ఉంటుంది. హెపటైటిస్ బికి నెలకు వెయ్యి రూపాయలకు మించి కాదు. హెపటైటిస్ సికి 3 నెలలు చికిత్స చాలు. రోజుకు ఒక టాబ్లెట్ వేసుకుంటే చాలు ఇది 99 శాతం నయం అవుతుంది. .

### ఎలా వస్తుంది?

హెపటైటిస్ బి, సి వైరస్‌లు ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తాయి. కలుషిత సిరంజిలు, నీడిల్స్ వాడడం, ఒకరికి వాడిన నీడిల్స్ మరొకరికి వాడితే, లైంగిక సంబంధాల వల్ల, తల్లి నుంచి బిడ్డకు, సర్జరీ చేయడానికి వాడే పరికరాలు సరిగ్గా స్టెరిలైజ్ చేయకపోవడం వంటి వాటి కారణంగానూ వస్తుంది.

### నివారించేద్దాం..

–సర్జరీ చేయడానికి ముందు, ఇతర వైద్య ప్రక్రియలు చేయడానికి ముందు, డయాలిసిస్‌కు ముందు హెపటైటిస్ బి, సి పరీక్షలు చేయించాలి. కొన్ని హాస్పిటల్స్‌లో హెపటైటిస్ ఉన్నవాళ్లకు సెపరేట్ డయాలసిస్ మెషీన్లను వాడుతారు. ఇది అన్ని చోట్ల పాటించాలి.

–గుర్తింపు లేని బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని తీసుకోవడం గానీ, ఇవ్వడం గానీ చేయొద్దు.

–హెపటైటిస్ బికి వ్యాక్సిన్ ఉంది. 3 డోస్‌లు తీసుకుంటే చాలు. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2011 నుంచి అప్పుడే పుట్టిన పిల్లలకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తున్నారు. అంతకుముందు పుట్టిన వాళ్లు అంటే 15 ఏళ్లు దాటిన వాళ్లందరూ 60 ఏళ్ల వయసువాళ్ల వరకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించుకోవాలి.

హెపటైటిస్ బి, సి టెస్టులు చేయించుకోవాలి.

–ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీల్లో అవగాహన పెంచాలి. వాళ్లు పబ్లిక్‌ని ఎడ్యుకేట్ చేస్తారు. –లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకుంటే లక్షల్లో ఖర్చవుతుంది. హెపటైటిస్ బి,సిలకు ట్రీట్మెంట్ తీసుకుంటే వేలల్లో మాత్రమే ఖర్చవుతుంది. కాబట్టి ఇన్‌ఫెక్షన్ స్థాయిలోనే వీటిని నివారించాలి.

–దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవాళ్ల కోసం ప్రభుత్వం పూనుకోవాలి. ఆరోగ్యశ్రీలో హెపటైటిస్ చికిత్సను కూడా చేర్చితే ఎక్కువమంది లబ్ధి పొందగలుగుతారు. జిల్లా స్థాయిలో హెపటైటిస్ పరీక్షలు, ట్రీట్‌మెంట్ అందుబాటులో ఉండాలి. హెచ్‌ఐవి లాగా భారీ ఎత్తున అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

హెపటైటిస్ సి వచ్చిన వాళ్లలో 20 శాతం మందికి లివర్ సిర్రోసిస్ వస్తుంది. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు. హెపటైటిస్ బి వచ్చినవాళ్లలో 70 నుంచి 80 శాతం మందిలో లివర్ సిర్రోసిస్ రావొచ్చు. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు.

### సేవ్ ది లివర్ ఫౌండేషన్

2017 జనవరి నెలలో హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్ల నివారణే లక్ష్యంగా ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని 100 ప్రాంతాల్లో స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ చేశాం. 30 వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించాం. స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని అవగాహన కలిగించాం. ఐజాలో 300 మంది పాజిటివ్ ఉంటే 20 మందే ట్రీట్‌మెంట్ ఖర్చు భరించగలిగేలా ఉన్నారు.



# మీకు మౌత్‌వాష్ వాడే అలవాటుందా... అయితే ఇది తప్పక చదవండి!

**నోటి శుభ్రత మాట దేవుడెరుగు**
**బీపీ ఉన్న వారికి మరీ ఇబ్బందులు**
**వ్యాయామం చేసినా ఎటువంటి ప్రయోజనం ఉండదు**

ఉదయాన్నే బ్రష్ చేసిన తర్వాత కొందరికి మౌత్‌వాష్ పుక్కిళ్లించడం అలవాటు. నోటి నుంచి దుర్వాసన రాకుండా, ఫ్రెష్‌గా ఉండేందుకు మౌత్ వాష్ వాడుతుంటారు. ఈ అలవాటు మీకూ ఉందా? అయితే తప్పకుండా ఈ కథనం చదవండి. ఎందుకంటే దీనివల్ల ప్రమాదం ఉందంటున్నారు ప్లేమౌత్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ముఖ్యంగా మీరు రోజూ చేసే వ్యాయామం వల్ల పొందే ప్రయోజనం పొందలేకపోగా, మరిన్ని సమస్యలు కొనితెచ్చుకున్నట్టు

ఇలా అవుతుందని చెబుతున్నారు.

వివరాల్లోకి వెళితే...

సాధారణంగా వ్యాయామం చేసిన వెంటనే రక్తపోటు కొంచెం పెరిగి ఆ తర్వాత తగ్గుతూ వస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగి రక్త నాళాలు వ్యాకోచం చెంది శరీరంలోని అవయవాలకు, కండరాలకు తగినంత ఆక్సిజన్ అందడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతారు. వాసోడైలేషన్ అని పిలిచే ఈ ప్రక్రియ వ్యాయామం చేసేటప్పుడు మాత్రమే జరుగుతుందన్నది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. కానీ ఆ తర్వాత కూడా చాలా సమయం ఇది కొనసాగడం శాస్త్రవేత్తలను ఆశ్చర్య పరిచింది. దీంతో ఆసక్తి కొలది వారు జరిపిన పరిశోధనల్లో నోటిలోని ఓ బ్యాక్టీరియా నైట్రేట్లతో జరుపుతున్న రసాయన చర్య ఇందుకు కారణమని స్పష్టమైంది. నైట్రిక్ ఆక్సైడ్ క్షీణించే క్రమంలో నైట్రేట్లు ఏర్పడుతుంటాయి. నోటిలోని కొన్ని రకాల బ్యాక్టీరియా ఈ నైట్రేట్లను కాస్త నైట్రైట్లుగా మార్చి మళ్లీ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి అయ్యేందుకు దోహదపడుతుంది. మౌత్‌వాష్ వాడడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతోంది. దీంతో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిలో తగ్గుదల నమోదవుతోంది. ఇదే వాసోడైలేషన్ ప్రక్రియ కొనసాగడానికి కారణమని తేల్చారు.



# ఛాతీమంటకు ఆహార ఔషధం!

ఆహారమే ఔషధం! విచిత్రంగా అనిపించినా– కొన్ని సమస్యలకు మందుల కన్నా మనం తినే తిండే బాగా పనిచేస్తుంది. అధ్యయనాలు సైతం ఈ విషయాన్ని నొక్కిచెబుతున్నాయి. ముఖ్యంగా అసిడిటీ, గుండెల్లో మంటకు కూరగాయలు, పండ్లు అధికంగా గల ఆహారం తీసుకోవటం ఎంతగానో తోడ్పడుతున్నట్టు, ఇది మందుల మాదిరిగానే సమర్థవంతంగా పనిచేస్తున్నట్టు తేలటమే దీనికి నిదర్శనం. తిన్న ఆహారం జీర్ణం కావటానికి మన జీర్ణాశయం ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే ఈ ఆమ్లం కొందరిలో జీర్ణాశయాన్ని దాటుకొని పైకి గొంతులోకి ఎగదన్నుకొని (రిఫ్లక్స్) వస్తుంటుంది. దీంతో ఛాతీలో మంట, గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవటం, విడవకుండా దగ్గు, ముద్ద మింగటంలో ఇబ్బంది, గొంతులో ఏదో తట్టుకున్నట్టు అనిపించటం వంటివి వేధిస్తుంటాయి. రిఫ్లక్స్ సమస్యకు డాక్టర్లు చాలావరకు ఓమిప్రాజోల్ వంటి మందులు ఇస్తుంటారు. కానీ వీటిని దీర్ఘకాలం వాడితే ఎముకలు పెళుసుబారటం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎగదన్నుకొచ్చే ఆమ్లానికి ఆహారంతోనే కళ్లెం వేయటంపై పరిశోధకులు దృష్టి సారించారు. కొందరికి కూరగాయలు, పండ్లు, పప్పులు, పొట్టుతీయని ధాన్యాలు, గింజపప్పులు (నట్స్) ఎక్కువగానూ మాంసం, పాల ఉత్పత్తులు పరిమితంగానూ తీసుకోవాలని సూచించారు. అలాగే ఆమ్లం ఎగదన్నుకు రావటాన్ని ప్రేరేపించే మద్యం, కాఫీ, టీ, చాక్లెట్, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, మసాలాలు, కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పారు. ఇక మరికొందరికి ఆహార నియమాలేవీ లేకుండా మందులు మాత్రమే ఇచ్చి.. ఆరు వారాల తర్వాత ఫలితాలు బేరీజు వేశారు. మందులు వేసుకున్నవారిలో 54% మందిలో ఛాతీలో మంట వంటి లక్షణాలు తగ్గుముఖం పడితే.. కేవలం ఆహార నియమాలు పాటించినవారిలో 63% మందిలో ఇలాంటి లక్షణాలు తగ్గుముఖం పట్టటం విశేషం. అంటే మందుల కన్నా ఆహారమే మరింత బాగా పనిచేసిందన్నమాట. దీంతో మరో ప్రయోజనం ఏంటంటే బరువు కూడా సగటున 4 కిలోల వరకు తగ్గటం! అందువల్ల ఛాతీలోమంటకు ఇలాంటి ఆహార పద్ధతి సమర్థవంతమైన, చవకైన మార్గం కాగలదని నిపుణులు సూచిస్తున్నారు.



## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని
# విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి – ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.